E KABURU - Digital News Paper
E-PAPER
# ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
హైదరాబాద్ (తేదీ) 07-03-2026 (వారం) శనివారం సంపుటి: 02 || సంచిక:64|| పేజీలు–6
www.ekaburu.com

## ఇజ్రాయెల్ 'అణు' గుండెకాయపై ఇరాన్ గురి



....(మిగతా4లో)



2

## మహాభారతంలో నా ఫేవరెట్ క్యారెక్టర్ కర్ణుడు

ఈ కబురు, హైదరాబాద్ :

తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. 2023 ఎన్నికల్లో ప్రజాపాలన రావాలని



3


## బీహార్‌లో ముగిసిన నితీష్ శకం

ఈ కబురు : బీహార్ రాజకీయాల్లో నితీష్ కుమార్ శకం ముగిసిందా? ఉన్నట్లుండి ఎందుకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారా? జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావిస్తున్నారా? రానున్న రోజుల్లో రాజకీయ ఎత్తుగడలు ముందే నితీష్ పసిగట్టారా? అందుకు ఇప్పటి నుంచి

## శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో
# ఏసీబీ తనిఖీలు..

### టౌన్ ప్లానింగ్ తో పాటు ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల్లో విచారణ

నకిలీ ఎల్ఆర్ఎస్, యూఎల్సీ, ఓసీ సర్టిఫికెట్ల వ్యవహారంపై ఆరా..









**ఈ-కబురు, శేరిలింగంపల్లి**

: హైటెక్ సర్కిల్ లో అడ్డు అదుపు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్న అధికారుల భరతం పట్టేందుకు ఏసీబీ నడుం బిగించింది.. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులే తమ జేబులు నింపుకునేందుకు అడ్డదారులు తొక్కుతుండడంపై ప్రజలు భారీ ఎత్తున ఫిర్యాదులు చేయడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు శుక్రవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టడం సంచలనంగా మారింది. సర్కిల్ పరిధిలో భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, నకిలీ సర్టిఫికెట్లతో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు రావడంతో శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

టౌన్ ప్లానింగ్ తో పాటు ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగగా, ఏసీబీ అధికారుల ఆకస్మిక తనిఖీలతో జోనల్, సర్కిల్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. ఏసీబీ అధికారులు ఉన్నంత సేపు భయంతో గడిపారు. ఏసీబీ తనిఖీలపై డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని తమకు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ శానిటరీ సహ వివిధ విభాగాలలో విచరించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందన్నారు. ఇప్పటికే కొన్ని చిన్నపాటి అక్రమాలను గుర్తించామని, పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందన్నారు. విచారణ ముగియడానికి మరింత సమయం పడుతుందని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదులో ఎక్కువ టౌన్ ప్లానింగ్ కి సంబంధించినవే ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎలాంటి నగదు లభ్యం కాలేదని డీఎస్పీ పేర్కొన్నారు.

....(మిగతా2 లో)

# బాంబు దాడులకు
## నెరవని ఇరాన్..!



- ఇరాన్ పై కొనసాగుతున్న భీకర యుద్ధం
- అమెరికా, ఇజ్రాయిల్ దాడులు
- యుద్ధం మొదలయ్యి వారం అవుతున్న తగ్గని ఇరాన్
- ఇరాన్ పోరాటం వెనుక రహస్య..!?
- యూఎస్ఇజ్రాయెల్ కు చిక్కని సీక్రెట్..!!
- యుద్ధం కారణంగా 1,230 మంది మృతి

ఈ కబురు ;

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం మొదలుపెట్టి వారం రోజులవుతోంది. అయినా ఇరాన్ ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ఓవైపు ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు చేస్తున్నా తొణకకుండా వీరితో పాటు గల్ఫ్ దేశాలపైనా వరుస ప్రతిదాడులు చేస్తోంది. అలాగే ఆయుధ సామాగ్రి విషయంలోనూ ఇరాన్ వద్ద ఎలాంటి కొరత ఉన్నట్లు కనిపించడం లేదు. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్ వద్ద ఆయుధ సామాగ్రి నిండుకుంటున్నట్లు నివేదికలు వస్తున్నాయి. దీని వెనుక ఉన్న సీక్రెట్ పైనే ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది.వాస్తవానికి అమెరికా గతంలో ఇరాన్ పై విధించిన ఆంక్షలకు ఆ దేశం పూర్తిగా కుదేలైపోవాలి. ఒకటి రెండు రోజుల యుద్ధం కూడా ఎదుర్కొనే పరిస్థితి ఉండకూడదు. కానీ ఇప్పుడు ఆ దేశం చేస్తున్న దాడులు చూస్తుంటే దీని వెనుక ఏదో ఒక సీక్రెట్ ఉందని అర్థమవుతోంది. అదే బిట్‌కాయిన్ మైనింగ్. 2019లో దీనిని అంతర్జాతీయంగా చట్టబద్ధం చేశారు. అదే ఇప్పుడు అగ్రరాజ్యాల ఆంక్షలను ఎదుర్కొనే వ్యూహాత్మక చెల్లింపుల నెట్‌వర్క్‌గా మారింది అంటున్నారు. దీని కింద బిట్ కాయిన్ పజిల్స్ ను పరిష్కరిస్తే బిట్ కాయిన్స్ లభిస్తాయి. ఇప్పుడు ఒక్కో బిట్ కాయిన్ బ్లాక్ విలువ 3.125 బిట్ కాయిన్లుగా ఉంది.ఇరాన్ కరెన్సీ పతనం, ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఆంక్షల కింద నలుగుతున్నా, టెహ్రాన్ విదేశాల నుంచి యంత్రాలు, ఇంధనం, సైనిక విడి భాగాలను కొనుగోలు చేస్తుంది. బిట్‌కాయిన్ మైన్ చేసి, ఖర్చు చేయడమే ఈ వ్యూహం. ఇరాన్ బిట్‌కాయిన్‌ను సుమారు ఎస్ 1,300కు మైన్ చేస్తుంది. అది ఎస్ 73,000 డాలర్లకు ట్రేడవుతున్నందున, ప్రతి కాయిన్‌కు ఎస్ 71,700 లాభం. దీన్ని ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థ వెలుపల వాడవచ్చు. ఈ వ్యూహం అమెరికా రెండు దశాబ్దాలుగా నిర్మించిన ఆంక్షల వ్యవస్థలో లొసుగును సృష్టిస్తుంది. దీనిలో తక్షణ బదిలీలు, కరస్పాండెంట్ బ్యాంకులు, అమెరికా ట్రెజరీ నియంత్రణ అవసరం లేదు.ఎన్ని ఆంక్షలున్నా ఇరాన్ క్రిప్టో ఎకోసిస్టమ్ 2025లో $7.78 బిలియన్లకు విస్తరించింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తో అనుసంధానమైన అడ్రస్ లు క్రిప్టో నెట్‌వర్క్ ల రోసగానికి పైగా ఉండి ఉంటూ $3 బిలియన్లకు పైగా లావాదేవీలు జరిపాయి. ప్రతి బిట్‌కాయిన్ లావాదేవీ బ్లాక్‌చెయిన్‌లో శాశ్వతంగా నమోదవుతుంది. ఫిబ్రవరి 28-మార్చి 2 మధ్య $10.3 మిలియన్లు ఎక్స్ఛేంజ్ నుండి బయటికి వెళ్లాయి. అప్పుడు గంటవారీ లావాదేవీలు 2026 సగటు కంటే 873 శాతం పెరిగాయి. నిఘా ఏజెన్సీలు ఈ సామర్థ్యాన్ని ఇప్పుడు అర్థం చేసుకుంటున్నాయి.

....(మిగతా3లో)

## అది 99 డేస్ యాక్షన్ ప్లాన్ కాదు..
# డైవర్షన్ ప్లాన్
### .. కాంగ్రెస్ వైఫల్యాలపై హరీష్ రావు ధ్వజం



- ఎనిమిది వందల రోజుల్లో ప్రజలకు చేసింది ఏమీ లేదు
- ప్రజాపాలన గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు చెత్తబుట్టపాలు
- పది వారాల పాలు పది రకాల పనుల పేరుతో మళ్లీ మోసానికి సిద్ధం

....(మిగతా2లో)





### ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక .. హైదరాబాద్‌లో అమలుపై.. మంత్రి పొన్నం దిశానిర్దేశం

....(2లో)

## మూసీ నిర్వాసితులకు
# అన్యాయం చేయం



### .. వారిని ఆదుకునే బాధ్యత నాదే, సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

- దేశంలోనే హైదరాబాద్ చాలా అందమైన నగరం
- మూసీ పరివాహకాన్ని పర్యాటకం తో పాటుగా వ్యాపారాభివృద్ధి చెందేలా చేస్తా
- ఎకో పార్క్ నిర్మాణం అద్భుతంగా ఉంది
- హైదరాబాద్ భవిష్యత్ పై పక్కా ప్రణాళికలు ఉన్నాయి; సిఎం రేవంత్ రెడ్డి


**ఈ కబురు, హైదరాబాద్ ;**

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కొత్వాల్‌గూడలో ఏర్పాటు చేసిన ఎకో హిల్ పార్కును ఆయన ప్రారంభించారు. అలాగే బుద్వేల్ లేఅవుట్ ఇంటర్‌ఛేంజ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ మూసీ నది ప్రక్షాళన ప్రాధాన్యతను వివరించారు.

....(మిగతా2లో)


## ఇరాన్ బేషరతుగా
## లొంగిపోవాల్సిందే!.. ట్రంప్

ఈ కబురు : ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందం ఉండదని, బేషరతుగా లొంగిపోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ తర్వాత ఇరాన్‌కు ఆమోదయోగ్యమైన నాయకుడి ఎన్నిక ఉంటుందన్నారు.



....(మిగతా3లో)

## అభివృద్ధికి అవరోధంగా ఉన్న
# చట్టాల రద్దు



- 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ పై త్వరలో నిర్ణయం
- ఫ్యాక్షనిజం, నక్సలిజం పోయి..రప్పా రప్పా రాజకీయం వచ్చింది
- నాడు ప్రభువా క్షమించు అన్న జగన్.. కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేసి ఏడుకొండల వాడిని క్షమాపణ అడగలేదేం
- 5 కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అసెంబ్లీలో చర్చలు, నిర్ణయాలు
- ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ప్రవర్తనతో ప్రభుత్వానికి ఇబ్బందులు తేవొద్దు
- ద్రవ్య వినిమయ బిల్లు సహా వివిధ అంశాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం
- ఆత్మనిర్భర్- వికసిత్ భారత్ సంకల్పంపై చేసిన తీర్మానానికి శాసనసభ ఆమోదం

....(4లో)

## ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా
# సాగునీటి ప్రాజెక్టులపై .. రేపు కీలక సమీక్ష

**... తెలంగాణ నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



ఈ కబురు, హైదరాబాద్ :

తెలంగాణ నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించారు. మార్చి 8వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో కీలక సమీక్షా సమావేశం జరగనుంది. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి సాగునీటి రంగాన్ని బలోపేతం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం.

....(మిగతా2లో)



## మరో బాంబు పేల్చిన ఈటల రాజేందర్
# .. సీనియారిటీపై షాకింగ్ కామెంట్స్

ఈ కబురు : బీజేపీ నేత, ఎంపీ ఈటల రాజేందర్ మారోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఉన్నోళ్లు సీనియర్ లీడర్లు కాదని.. రాజకీయాల్లో ఉన్నవారే అసలైన సీనియర్ అంటూ వ్యాఖ్యానించారు. పార్టీలో గత కొంతకాలంగా జరుగుతున్న సీనియర్, జూనియర్ రచ్చపై ఈ మేరకు తన అభిప్రాయాన్ని తెలియజేశారు. గెలుపు గర్వంతో కాకుండా ప్రజాసేవకే అంకితమవ్వాలని పార్టీ నేతలు, శ్రేణులకు సూచించారు. ఇటీవల ఎన్నికైన బీజేపీ కౌన్సిలర్లు, కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమాన్ని నిజామాబాద్ లోని కమ్మ సంఘంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు హుందాగా వ్యవహరించాలన్నారు.

....(మిగతా2లో)

# శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు..



శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం



టౌన్ ప్లానింగ్ విభాగంలో కొనసాగుతున్న ఏసీబీ తనిఖీలు



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్

**టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రత్యేక తనిఖీలు...**

ఏసీబీ అధికారులు శుక్రవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో చేపట్టిన తనిఖీల్లో ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజల నుంచి అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగం పైనే ఫిర్యాదులు రావడంతో గత కొద్దిరోజులుగా భవన నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులను చెక్ చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలకు ఇచ్చిన ఎన్ఓసిలను పరిశీలించారు. దీంతోపాటు నకిలీ ఎల్ఆర్ఎస్, యూఎల్సీ సర్టిఫికెట్లను ఆసరాగా చేసుకుని భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసిన ఫిర్యాదులపై ఆరా తీశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఎల్ఆర్ఎస్ యుఎల్సి సర్టిఫికెట్లతో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసిన పలు ఫైళ్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలుస్తుంది. ప్రత్యేకంగా ఎల్ఆర్ఎస్ సర్వే నెంబర్లలో ఇచ్చిన అనుమతులుపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల తనిఖీలతో ప్రస్తుతం పని చేస్తున్న అధికారులతో పాటు గతంలో ఇక్కడ పనిచేసే వెళ్లిన అధికారుల్లో సైతం టెన్షన్ మొదలైందని చర్చ సాగుతుంది.

# మహాభారతంలో నా ఫేవరెట్ క్యారెక్టర్ కర్ణుడు



ఈ కబురు, హైదరాబాద్ :
తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. 2023 ఎన్నికల్లో ప్రజాపాలన రావాలని కోరుకున్న ఉద్యోగుల కష్టం వల్లే ఈ ప్రభుత్వం ఏర్పడిందని కృతజ్ఞతలు తెలిపారు. గతంలో అధికార యంత్రాంగం లేకపోయినా.. అక్రమ కేసులు ఎదుర్కొంటూనే ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటానికి తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత దేశంలోనే వర్గీకరణను అమలు చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని గర్వంగా ప్రకటించారు. వర్గీకరణ పోరాటంలో తాను ఎందుకు అండగా నిలబడ్డానో వివరిస్తూ మహాభారతంలోని కర్ణుడు, బార్బరి పాత్రలను ఉదహరించారు. కర్ణుడు మిత్రధర్మం కోసం ఎలా నిలబడ్డారో.. తాను కూడా మాదిగలను మిత్రులుగా భావించి అండగా నిలబడ్డానని చెప్పారు. బలహీనుల పక్షాన నిలబడటమే భీమసేనుడి కుమారుడి లక్షణమని.. న్యాయం మీ వైపు ఉంది కాబట్టే తాను రాజకీయ రిస్క్ తీసుకుని మరీ ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. వర్గీకరణ అమలు తర్వాత కూడా ప్రమోషన్లు, ఉన్నత విద్య, భూముల రక్షణ వంటి సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. తాను ముందుండి పోరాడుతున్నప్పుడు వెనుక నుంచి జరిగే రాజకీయ దాడులను జాతి అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులే ఈ పాలనకు కళ్లు, చెవులు అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరడంలో ఉద్యోగులే బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలన్నారు. 99 రోజుల కార్యాచరణ ద్వారా రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు. ఖజానా ఖాళీగా ఉన్నా.. ఆర్థిక భారాలున్నా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలకు 1000 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని.. పన్నుల వసూలులో ఉద్యోగులు కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని సూచించారు. గత ప్రభుత్వం జాతిని గొర్రెలు, బర్రెలు, చేపలు పట్టుకోవడానికే పరిమితం చేయాలని చూసిందని విమర్శించారు. తన ప్రభుత్వం మాత్రం ఈ జాతి బిడ్డలను డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లుగా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమాజంలో మాదిగ బిడ్డలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా ఎదగాలని.. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా మారి రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సామాజిక న్యాయం సిద్ధిస్తుందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తానని.. ఈ పదవిని పదిమందికి ఉపయోగపడేలా వినియోగిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## మూసీ నిర్వాసితులకు
# అన్యాయం చేయం



ప్రస్తుతం మూసీ నది మురికి కూపంగా మారిందని.. ఆ పరిసరాల్లో పేరుకు పోయిన చెత్త వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషితమైన వాతావరణంలో నివసించాలని ఎవరూ కోరుకోరని.. అందుకే నదిని శుభ్రం చేసి సుందరీకరిస్తామని చెప్పారు. మూసీ పరీవాహక ప్రాంతాన్ని కేవలం పర్యాటక కేంద్రంగానే కాకుండా పెద్ద ఎత్తున వ్యాపారాలు విస్తరించేలా అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. నగర అభివృద్ధి ప్రక్రియలో భాగంగా కొందరు తమ భూములను కోల్పోవాల్సి రావడం సహజమన్నారు. అయితే నిర్వాసితులకు ప్రభుత్వం తరపున పూర్తి భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని.. అందరితో చర్చించి సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. దేశంలోని ఇతర నగరాల కంటే హైదరాబాద్ ఎంతో అందమైనదని ముఖ్యమంత్రి కొనియాడారు. ఎకో పార్క్ నిర్మాణం అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు. సమర్థవంతమైన ప్రభుత్వాలు ఉన్నప్పుడే నగరాలు ప్రపంచ నగరాలతో పోటీ పడగలవని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను గత పాలకులు కావాలనే అడ్డుకుంటున్నారని విమర్శించారు. పదేళ్ల అధికారంలో వారు ఏమీ చేయలేకపోయారని.. ఇప్పుడు తాము చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. హైదరాబాద్ భవిష్యత్తుపై తమ ప్రభుత్వం వద్ద పక్కా ప్రణాళికలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సీఎం తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు ద్వారా నగర రూపురేఖలు మారిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేస్తామని వివరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలను కోరారు. నగరాన్ని ఒక గొప్ప వారసత్వ సంపదగా రాబోయే తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

# అది 99 డేస్ యాక్షన్ ప్లాన్ కాదు.. డైవర్షన్ ప్లాన్



ఈ కబురు, హైదరాబాద్ ;
రేవంత్ సర్కారు తాజాగా ప్రకటించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని మాజీ మంత్రి బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. ప్రభుత్వ పాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ కొత్త డైవర్షన్ డ్రామాకు తెర తీశారని ఆయన ధ్వజమెత్తారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎనిమిది వందల రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేక ఇప్పుడు 99 రోజుల ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో నాటకం ఆడుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. రెండున్నరేళ్ల పాలన తర్వాత ఇప్పుడు ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయా అని ఆయన ప్రశ్నించారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు.. వైఫల్యాలు.. కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కామ్‌ల నుండి తప్పించుకోవడానికే ఈ ఆర్భాటమని ఎద్దేవా చేశారు. గతంలో రెండు సార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుండి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు ఇంకా చెత్త బుట్టల్లోనే మగ్గుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఆ పాత దరఖాస్తులకు దిక్కు లేదు కానీ మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధం కావడం సిగ్గుచేటని హరీశ్ రావు అన్నారు. అసలు రెండున్నరేళ్లలో ఏం చేశారని గ్రామసభల్లో ప్రచారం చేసుకుంటారని ఆయన నిలదీశారు. రైతు భరోసా ఊసే లేదని.. గత సీజన్ పంట బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆయన విమర్శించారు. చివరకు యూరియా కూడా సరఫరా చేయలేక రైతులను నడిరోడ్డు మీదకు ఈడ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మించి గొంతు కోసిన ఈ మోసాల గురించి గ్రామాల్లో రైతులకు ఏం వివరిస్తారని ఆయన ప్రశ్నించారు. మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలన్న హామీని గాలికి వదిలేసి జాబ్ క్యాలెండర్‌ను జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మార్చారని దుయ్యబట్టారు. మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటీకి తెగబడ్డారని.. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పట్టించుకోకుండా ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని విమర్శించారు. ఆసుపత్రుల్లో మందులు లేక.. బడుల్లో వసతులు కరువై.. గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని ప్రభుత్వం తన వైఫల్యాలను తానే ఒప్పుకుంటోందని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. పారిశుధ్యం.. ఫైళ్ల క్లియరెన్స్ వంటి కనీస బాధ్యతలను కూడా ఒక ఈవెంట్‌లా కలర్ ఇవ్వడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. గ్యారెంటీలు అందక ఎదురుచూస్తున్న లక్షలాది మంది బాధితుల సంగతి ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సోలార్ విద్యుత్.. పర్యావరణం.. డ్రగ్స్ నియంత్రణ వంటివన్నీ కేవలం పత్రికా పబ్లిసిటీ కోసమే తప్ప ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పేరిట చేస్తున్న గారడీలను ప్రజలు గమనిస్తున్నారని హరీశ్ రావు హెచ్చరించారు. సంక్షేమాన్ని విస్మరించి ప్రజా పాలన మాటున కొనసాగిస్తున్న దుర్మార్గ పాలనను నిలదీసేందుకు గ్రామగ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

# ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై .. రేపు కీలక సమీక్ష



. ప్రాజెక్టుల వారీగా ఉన్న సాంకేతిక, క్షేత్రస్థాయి అడ్డంకులను, జిల్లాలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన సాగునీటి పథకాలపై ఈ సమీక్షలో సమగ్రంగా చర్చించనున్నారు. ఎస్. జైపాల్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంపై ప్రత్యేకంగా సమీక్షించనున్నారు. వీటితో పాటు రాజీవ్ భీమా, జవహర్‌లాల్ నెహ్రూ ఎత్తిపోతల పథకాలు, కోయిల్ సాగర్, ప్రియదర్శిని జూరాల వంటి ప్రధాన ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకోనున్నారు. మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై కూడా ఈ సమావేశంలో స్పష్టత రానుంది.సమావేశానికి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో ఉన్న భూసేకరణ (L.A.), పునరావాస (R&R) సమస్యలపై పూర్తి వివరాలతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రాజెక్టులను త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. రాజకీయ ప్రతినిధులు.. అధికారుల సమన్వయంతో సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ నోట్ రూపొందించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఐకాడ్ (I&CAD) కార్యదర్శి ఈ. శ్రీధర్, వివిధ శాఖల ముఖ్య అధికారులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. వీరితో పాటు ఇంజనీర్ ఇన్ చీఫ్ (ENC)లు, వివిధ విభాగాల చీఫ్ ఇంజనీర్లు, ప్రాజెక్టు పనులు చేపడుతున్న ఏజెన్సీ ప్రతినిధులు కూడా హాజరు కానున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి అవసరాలను తీర్చే దిశగా ఈ సమావేశం ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతి వారం ఇటువంటి సమీక్షలు నిర్వహించాలని మంత్రి యోచిస్తున్నారు.

## మరో బాంబు పేల్చిన ఈటల రాజేందర్ ..సీనియారిటీపై షాకింగ్ కామెంట్స్



గెలుపు గర్వంతో ముందుకు వెళ్తే భవిష్యత్తు రాజకీయం అంధకారమవుతుందన్నారు. అలాగే ప్రజలకు సేవ చేసినప్పుడే నిజమైన గుర్తింపు వస్తుందన్నారు. రాజకీయ చరిత్రలో రైతులతో పెట్టుకున్న ఏ పార్టీ కూడా బతికి బట్టకట్టలేదని ఈ సందర్భంగా ఎంపీ ఈటల పేర్కొన్నారు. ఒకప్పుడు బీఆర్ఎస్ (BRS) విర్రవీగిన తనంతో ముందుకు వెళ్లిందన్నారు. ప్రజలు, రైతులను, ఉద్యోగులను పట్టించుకోకుండా అహంకారపూరిత పాలన చేసిందన్నారు. చివరికి ఆ పార్టీ.. మట్టిలో కలిసిపోయిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక మంత్రి హోదాలో తాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రతిపక్షంలో ఉన్న డీఎస్ మెచ్చుకున్నారని ఈటల గుర్తుచేశారు. ఆయన రాజకీయ గురువైన అర్గుల రాజారాం.. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో దానిని పోల్చారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ డీఎస్ హుందాతనం ప్రదర్శించేవారన్నారు. ప్రతిపక్షం అంటేనే విమర్శించడం కాదని.. అధికార పక్షం అంటే అధికారం చూపడం కాదని ఈటల పేర్కొన్నారు.

## ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక
# ..హైదరాబాద్‌లో అమలుపై.. మంత్రి పొన్నం దిశానిర్దేశం



ఈ కబురు, హైదరాబాద్ :
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో సమష్టికృషితో విజయవంతం చేయాలని హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మైనార్టీ మంత్రి మొహ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో శాఖల వారీగా చేపట్టాల్సిన అంశాలపై మంత్రి అధికారులకు వివరించారు. హైదరాబాద్ జిల్లాలో పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్యం, పిల్ల భద్రత, సంక్షేమం, నో డ్రగ్స్ , విద్య, యువత, క్రీడలు, మహిళలు పర్యావరణం అనే పది ప్రధానాంశాలున్నాయని చెప్పారు. వాటన్నింటిని 99 రోజుల్లో పరిష్కరించాలని పేర్కొన్నారు. ఒక్కో ప్రధానాంశంకు సంబంధించి ఆ శాఖలకు సంబంధించిన ఉన్నత అధికారులు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని మంత్రి వెల్లడించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారం మార్చి 26 నుండి మార్చి 15 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యంకు సంబంధించి ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ట్రాఫిక్ పోలీసు విభాగంలో 'సురక్షితంగా చేరుకోండి' కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు చేపట్టడం జరుగుతుందని, సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు నిర్వహించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అలా ప్రతీ శాఖలోనూ నిర్దేశిత కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి పొన్నం సూచించారు. అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో జిల్లా మంత్రుల సన్నాహక సభలు జరుగుతాయని, మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్, సొసైటీ చైర్మన్లను కూడా ఆహ్వానించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, పోలీస్ కమిషనర్ సజ్జనార్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ జైహింద్ యాదవ్ ను కలిసిన పల్లపు సురేందర్


రోహిత్ వేముల విగ్రహానికి నివాళులర్పిస్తున్న జైహింద్ యాదవ్, సురేందర్


స్థానిక నాయకులతో కలిసి జైహింద్ యాదవ్ కు స్వాగతం పలుకుతున్న సురేందర్

### ఓబీసీ వర్గాల అభివృద్ధిపై చర్చ

ఈకబురు, శేరిలింగంపల్లి : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఓబీసీ విభాగం చైర్మన్ డాక్టర్ అనిల్ జైహింద్ యాదవ్ ను శుక్రవారం నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు సురేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. గోపన్ పల్లిలో అనీల్ జైహింద్ యాదవ్ ను కలిసిన సురేందర్ పలు అంశాలపై భేటి అయ్యారు. మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సమాజంలో ముందుకు తీసుకెళ్లడం, సామాజిక న్యాయం సాధనతో పాటు ఓబీసీ వర్గాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న రోహిత్ వేముల స్మారక విగ్రహం వద్ద అనిల్ జైహింద్ యాదవ్ తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమానత్వం, సామాజిక న్యాయం కోసం మహనీయులు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఓబీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని పోరాటం చేస్తున్న జైహింద్ యాదవ్ ను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఓబీసీ వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, మంజలి హనుమంతు స్థానిక నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోలీ కోసం ఏర్పాటు చేసిన బెలూన్ ను
# నిర్లక్ష్యంగా వదిలేసిన ఫలితం

**గచ్చిబౌలి బ్రహ్మకుమారిస్ లో బెలూన్ పేలి నలుగురికి గాయాలు**

ఈకబురు, శేరిలింగంపల్లి : హోలీ వేడుకల కోసం ఓ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన గ్యాస్ బెలూన్ ను నిర్లక్ష్యంగా వదిలివేయడంతో అది ఎగురుకుంటూ వెళ్లి పక్కనే ఉన్న బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక కేంద్రంలో పడి పేలిపోయి నలుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో కాలిన గాయాలైన ఒకరి పరిస్థితి విషయంగా ఉంది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన హోలీ వేడుకల్లో భాగంగా ప్రచారం కోసం ఓ గ్యాస్ నింపిన భారీ బెలూన్ ను ఏర్పాటు చేశారు. వేడుకల అనంతరం బెలూన్ ను తొలగించకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో హీలియం గ్యాస్ తో నింపిన బెలూన్ శుక్రవారం గాలికి ఎగురుకుంటూ వెళ్లి కొద్ది దూరంలో ఉన్న బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాంతిసరోవర్ ఆధ్యాత్మిక ప్రాంగణంలో పడింది. తమ ఆవరణలో పడిన బెలూన్ ను తొలగించేందుకు అక్కడ సేవలందిస్తున్న వాలంటీర్లు ప్రసాద్, క్రిష్ణ శ్రీను, సురేందర్ లు ప్రయత్నించారు. ఈ క్రమంలో బెలూన్ ఒక్కసారిగా పేలిపోయి మంటలు చెలరేగాయి. మంటల కారణంగా సంఘటనా స్థలిలో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి, దీంతో వారిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో ప్రసాద్ కు 50 శాతం కాలిన గాయాలు కాగా, కృష్ణ సురేందర్. శ్రీనులు 30 శాతం గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయాలు ఎక్కువగా ఉన్న ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు బ్రహ్మకుమారీస్ కు నేరుకొని విచారణ చేపట్టారు. సంధ్య కన్వెన్షన్ లో రాహుల్ అనే ఆర్గనైజర్ నిర్వహించిన రంగదేశీ హోలీ వేడుకల్లో బెలూన్ ను ఏర్పాటు చేసి, నిర్లక్ష్యంగా వదిలివేసినట్లు గుర్తించిన పోలీసులు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


బ్రహ్మకుమారీస్ ఆవరణలో పేలిన గ్యాస్ బెలూన్

## అనంత హోమియోపతి ఆధ్వర్యంలో
# మార్చి 8న బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షా శిబిరం

**మహిళా దినోత్సవం సందర్భంగా ఉచితంగా వైద్య పరీక్షలు**

ఈకబురు, శేరిలింగంపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8న అనంత హోమియోపతి క్లినిక్ లో మహిళల కోసం ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ (బిఎండి) పరీక్షా శిబిరం నిర్వహిస్తున్నారు. న్యూ ఎంఐజిలోని రోడ్ నెంబర్ 12లో గల క్లినిక్ లో 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగనుందని క్లినిక్ వైద్యులు తెలిపారు. శుక్రవారం అనంత హోమియోపతి క్లినిక్ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సుచరితలు మాట్లాడుతూ.. మహిళలు వయస్సు పెరుగుతున్న కొద్దీ ఎముకల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆర్థరైటిస్ మరియు జాయింట్ నొప్పుల సమస్యల చికిత్సలో హోమియోపతి వైద్యం మరియు ఓజోన్ థెరపీ కలిపి ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. మహిళలలో ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ ఎముకల బలహీనత, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు అధికంగా కనిపిస్తాయని, బోన్ మినరల్ డెన్సిటీ పరీక్ష ద్వారా ఎముకలలో ఖనిజాల సాంద్రతను కొలిచి ఎముకల బలం ఎంత ఉందో తెలుసుకోవచ్చని అన్నారు. భవిష్యత్తులో ఎముకలు విరిగే ప్రమాదాన్ని ముందుగానే అంచనా వేయడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుందని వైద్యులు పేర్కొన్నారు. ముఖ్యంగా మెనోపాజ్ అనంతరం ఉన్న మహిళలు, తరచూ ఎముకల నొప్పులతో బాధపడుతున్నవారు, వయోవృద్ధ మహిళలు ఈ పరీక్ష చేయించుకోవడం ద్వారా ఎముకల సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని తెలిపారు. మార్చి 8న నిర్వహించనున్న ఈ ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరంలో పాల్గొనదలచిన మహిళలు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న మహిళలు 7995682124 ఫోన్ నంబరుకు సంప్రదించి ముందస్తు నమోదు చేసుకుంటే వారికి ప్రత్యేక స్లాట్ కేటాయించబడుతుందని తెలిపారు. దీనివల్ల వేచి ఉండే సమయం తగ్గి, కేటాయించిన స్లాట్ సమయానికి వచ్చి పరీక్ష చేయించుకునే సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు.

# బాంబు దాడులకు నెరవని ఇరాన్..!





**1,230 మంది మృతి..**

ఇరాన్ పై ఇజ్రాయెల్ అమెరికా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం ప్రారంభమైన దాడులు ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. ఇరాన్ సైతం ఇజ్రాయెల్ తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులను తీవ్రతరం చేస్తోంది. యూఏఈ, కువైట్, ఖతార్, బహ్రెయిన్, సౌదీ అరేబియా, సైప్రస్, ఇరాక్, జోర్డాన్ తదితర దేశాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతోంది. అయితే ఈ దాడుల్లో ఇప్పటివరకూ దాదాపు 1200 మంది కంటే ఎక్కువే మృతి చెందినట్లు సమాచారం.ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాల మధ్య జరుగుతున్న దాడుల్లో ఇప్పటివరకూ ఇరాన్ లో 1000 మందికిపైగా మృతి చెందినట్లు సమాచారం. అలాగే లెబనాన్ లో 50 మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇక ఇజ్రాయెల్ లో 12 మందికి పైగా మృతి చెందినట్లు సమాచారం. అలాగే యూఎన్ అందించిన సమాచారం ప్రకారం దాదాపు లక్ష మంది పౌరులు ఇరాన్ నుంచి వలస వెళ్లినట్లు పేర్కొంది. యుద్ధం ప్రారంభమైన 2 రోజుల్లోనే ఈ వలసలు ప్రారంభమైనట్లుగా వెల్లడించింది.మరోవైపు ఇజ్రాయెల్ మరోసారి ఫ్రెష్ అటాక్స్ చేస్తోంది. ఇరాన్ లోని టార్గెట్ స్థావరాలపై దాడులకు పాల్పడుతోంది. అలాగే లెబనాన్, బీరట్ లోని హెజ్ బొల్లా స్థావరాలపైనా దాడులు చేస్తోంది. ఇక ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సరిహద్దులో ఉగ్రవాద కదలికలు నమోదవుతున్నాయని హెచ్చరించారు.మరోవైపు యూఎస్ డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్ సేత్, యుద్ధం పరిధి విస్తరిస్తోందని అన్నారు. అంతర్జాతీయ జలాల్లో ఇరాన్ కు చెందిన యుద్ధనౌకను అమెరికా ముంచేసిందని తెలిపారు.ఇక లెబనాన్ లో ఇరాన్ కు చెందిన హెజ్ బొల్లా గ్రూప్ స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. అలాగే బహ్రెయిన్, కువైట్, ఇజ్రాయెల్ లో ఇరాన్ దాడులను తీవ్రతరం చేస్తోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచమార్కెట్ లో చమురు ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇరాన్, ఇజ్రయెల్ అమెరికా మధ్య యుద్ధం కారణంగా ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరుగుతున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.ఫ్రాన్స్ ప్రధాని ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ తో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ లో మాట్లాడారు. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులపై చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ త న అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. దౌత్యం చర్చల ద్వారానే ఇరు దేశాల మధ్య సమస్యలు పరిష్కారం కావాలని అభిప్రాయపడినట్లు తెలిపారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు తమ మద్దతు ఉంటుందని వివరించారు.

**--చమురు ఉత్పత్తి బంద్..? ..కీలక నిర్ణయం దిశగా గల్ఫ్..!?**

ఇరాన్ పై ఇజ్రాయెల్అమెరికా యుద్ధం ప్రారంభించిన గల్ఫ్ దేశాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఖమేనీ హత్య తర్వాత ఇరాన్ జరుపుతున్న ప్రతీకార దాడుల్లో గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్లకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. దీంతో పాటు ఆయా దేశాల్లోని చమురు ఉత్పత్తిదారులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ఇందులో సౌదీ దిగ్గజం ఆరామ్కోతో పాటు పలు సంస్థలు ఉన్నాయి. దీంతో గల్ఫ్ లో చమురు ఉత్పత్తి నిలిచిపోనుంది.ఇరాన్ దాడుల నేపథ్యంలో మరికొన్ని రోజుల్లో చమురు ఉత్పత్తిని నిలిపేయాలని గల్ఫ్ దేశాల్లోని చమురు ఉత్పత్తిదారులు సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఇది అమల్లోకి రానుంది. దీని ప్రభావం కచ్చితంగా చాలా దేశాలపై పడబోతోంది. ఈ నేపథ్యంలో ఖతార్ ఇంధన మంత్రి మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను కుప్పకూల్చవచ్చని హెచ్చరించారు. గల్ఫ్ ఇంధన ఎగుమతిదారులందరూ కొన్ని రోజుల్లో ఉత్పత్తిని నిలిపివేసి, చమురు ధరలను బ్యారెల్కు $150కి పెంచవచ్చని తెలిపారు.ఇరాన్ డ్రోన్ దాడి దాని అతిపెద్ద ద్రవీకృత సహజ వాయువు ప్లాంట్ను తాకిన తర్వాత ఖతార్ దాని సాధారణ డెలివరీ చక్రాన్ని పునరుద్ధరించడానికి వారాల నుండి నెలలు పడుతుందని ఇంధన మంత్రి సాద్ అల్కాబి తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలోని అన్ని ఎగుమతిదారులు ఫోర్స్ మేజ్యూర్కు పిలుపునివ్వాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. వారు అలా చేయకపోతే ఏదో ఒక సమయంలో దానికి చట్టబద్ధంగా బాధ్యత చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఎల్ఎన్జీ ఉత్పత్తిదారు అయిన ఖతార్, ఈ వారం దాని రాస్ లఫాన్ యూనిట్ లో సమ్మె తర్వాత మూసేసింది. దీని ప్రభావం ఇప్పటికే కనిపిస్తోంది.

## మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న
## ఇఫ్తార్ విందులు : కొమిరిశెట్టి సాయిబాబా


ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి సాయిబాబా


ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి సాయిబాబా

**ఖాజాగూడలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సాయిబాబా**

ఈకబురు, శేరిలింగంపల్లి : తెలంగాణలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాసం ఉండే ముస్లిం సోదరుల దీక్ష విరమణ కోసం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్న సాయిబాబా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు పళ్లు అందజేసి దీక్ష విరమింప చేశారు. అనంతరం ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి గంగా జమున తెహజీబ్ కు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింలకు ఇఫ్తార్ విందులు హిందువులు ఏర్పాటు చేయడం అనాదిగా వస్తుందన్నారు. కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులో పాల్గొని నగర ప్రజలు మతసామరస్యాన్ని చాటుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బురాన్, తాహెర్, ఖాదర్ ఖాన్, మక్బూల్, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ బేషరతుగా లొంగిపోవాల్సిందే!.. ట్రంప్

వివిధ భాగస్వామ్య పక్షాలతో కలిసి ఇరాన్ను సంక్షోభం నుంచి బయటకు తీసుకువచ్చేందుకు తాము కృషి చేస్తామన్నారు. గతంలో లేని విధంగా ఇరాన్ను ఆర్థికంగా మెరుగైన, బలమైన స్థితికి తీసుకువస్తామన్నారు. ఇరాన్కు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొంటూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పోస్టు చేశారు.

--మధ్యవర్తిత్వ ప్రయత్నాలు..!

మరోవైపు పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంపై కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేస్తున్నాయని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ పేర్కొన్నారు. అయితే, ఏయే దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. తమ ప్రాంతంలో శాశ్వత శాంతికి కట్టుబడి ఉన్నామని.. అయినప్పటికీ, తమ దేశ గౌరవం, సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

## బీహార్‌లో ముగిసిన నితీష్ శకం
## .. ఇకపై పెద్దల సభకు, కొత్త ప్రభుత్వానికి ఫుల్ సపోర్ట్



ఈ కబురు : బీహార్ రాజకీయాల్లో నితీష్ కుమార్ శకం ముగిసిందా? ఉన్నట్లుండి ఎందుకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారా? జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావిస్తున్నారా? రానున్న రోజుల్లో రాజకీయ ఎత్తుగడలు ముందే నితీష్ పసిగట్టారా? అందుకు ఇప్పటి నుంచి అడుగులు వేస్తున్నారా? ఈ క్రమంలో సీఎం పదవికి రాజీనామా చేసి రాజ్యసభలో అడుగుపెట్టనున్నారా? అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

**--బీహార్‌లో ముగిసిన నితీష్ శకం.. సీఎంగా బీజేపీకి ఛాన్స్**

బీహార్ అంటే ఒకప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్. ఇప్పుడు నితీష్‌కుమార్ పేరు ముందుగా గుర్తుకు వస్తుంది. దాదాపు రెండు దశాబ్దాలపాటు ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారు. గతేడాది బీజేపీతో కలిసి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగి విజయఢంకా మోగించారు. బీజేపీజేడీయూ మధ్య ఎలాంటి ఒప్పందం జరిగిందో తెలీదుగానీ రేపో మాపో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. ఇప్పుడు ఆయన రాజ్యసభకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దశాబ్దాలకు పైగా మీరు, మీ నమ్మకాన్ని, మద్దతును నిరంతరం నిలబెట్టుకున్నానని రాసుకొచ్చారు. మీరిచ్చిన బలం ద్వారానే మేము బీహార్‌కు సేవ చేస్తామన్నారు. మీ విశ్వాసం, మద్దతు కారణంగానే బీహార్ ఇవాళ అభివృద్ధి, గౌరవం అనే కొత్త కోణాన్ని స్వీకరిస్తోందన్నారు.

**--ఇకపై పెద్దల సభకు, కొత్త ప్రభుత్వానికి ఫుల్ సపోర్ట్**

తాను గతంలో చాలాసార్లు మీకు నా కృతజ్ఞతలు తెలియజేశానని ప్రస్తావించారు. తన పార్లమెంటరీ జీవితం ప్రారంభం నుండి, బీహార్ శాసన సభ, పార్లమెంటు ఉభయ సభలలో సభ్యుడిని కావాలని కోరిక బలంగా కోరుకున్నట్లు ప్రస్తావించారు. రాజ్యసభ సభ్యుడిని కావాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. మీతో ఈ సంబంధం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందన్నారు. బీహార్‌లో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వానికి తన పూర్తి మద్దతు, మార్గదర్శకత్వం ఉంటుందన్నారు. అభివృద్ధి చెందిన బీహార్‌ను నిర్మించడానికి కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉంటానని, ఈ విషయంలో నేను మీకు హృదయపూర్వకంగా హామీ ఇస్తున్నాను.

త్వరలో నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. నితీష్ తప్పుకోవడంతో బీహార్‌కు బీజేపీకి చెందిన వ్యక్తి కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారు. ముఖ్యమంత్రి రేసులో సామ్రాట్ చౌదరి, నిత్యానంద రాయ్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరిలో ఎవరో ఒకరు బాధ్యతలు చేపట్టనున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. డిప్యూటీ సీఎంగా ఉన్న సామ్రాట్ చౌదరి, వివిధ శాఖల బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

మరో వెర్షన్‌కు వద్దాం.. రాజ్యసభకు వెళ్లిన తర్వాత కేంద్రమంత్రిగా నితీష్‌కుమార్ బాధ్యతలు చేపట్టే అవకాశముందని ప్రచారం లేకపోలేదు. ప్రస్తుతం నితీష్ కొడుకు నిషాంత్ కుమార్‌ను బీహార్ రాజకీయాల్లో యాక్టివ్ చేయాలని భావించి ఈ స్కెచ్ వేసినట్టు వెనుక చర్చ జరుగుతోంది. నిషాంత్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. మొత్తానికి జాతీయ స్థాయిలో మునుపటి మాదిరిగా జేడీయూ చక్ర తిప్పాలన్నది నితీష్ ఆలోచనగా చెబుతున్నారు. దీని వెనుక పెద్ద స్కెచ్ ఉందని అంటున్నారు. గతంలో ఆర్జేడీ కలిసి కలిసి బీహార్ ఎన్నికల్లో నితీష్ పోటీ చేశారని, ఆ తర్వాత ఇండియా కూటమిలోకి వెళ్లారని అంటున్నారు. బీహార్ ఎన్నికలకు ముందు బీజేపీతో జత కట్టారని గుర్తు చేస్తున్నారు. నితీష్ రాజకీయాల వెనుక ఏదో జరుగుతోందన్న చర్చ బలంగా కొనసాగుతోంది.


## సివిల్స్ ఫలితాలు విడుదల

## .. అనూజ్ అగ్నిహోత్రికి టాప్ ర్యాంక్




ఈ కబురు :
2025 సివిల్స్ పరీక్ష ఫలితాలను ఇవాళ యూపీఎస్సీ రిలీజ్ చేసింది. అనూజ్ అగ్నిహోత్రి .. సివిల్స్ పరీక్షల్లో టాప్ ర్యాంక్ సాధించినట్లు యూపీఎస్సీ పేర్కొన్నది. సుమారు 958 మంది సివిల్ సర్వీసులకు క్వాలిఫై అయినట్లు యూపీఎస్సీ వెల్లడించింది. జనరల్ కేటగిరీలో 317, ఈడబ్ల్యూఎస్ 104, ఓబీసీ 306,ఎస్సీ 158, ఎస్టీ 73 మంది సివిల్స్ సాధించినట్లు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన ప్రకటనలో పేర్కొన్నది. టాప్ టెన్ ర్యాంకర్లలో అనూజ్ అగ్నిహోత్రి, రాజేశ్వరి సువి, ఆకాన్ష్ దూల్, రాఘవ్ జున్‌జున్‌వాలా, ఇషాన్ భట్నాగర్, జిన్యా అరోరా, ఏఆర్ రాజా మోహిద్దిన్, పక్షల్ సెక్రెట్రీ, ఆస్తా జైన్, ఉజ్వల్ ప్రియాంక్ ఉన్నారు.

## బేర్ మళ్లీ వచ్చింది: భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్‌లు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. ఒక్కరోజు తిరగక ముందే మళ్లీ బేర్ గుప్పిట్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ వెయ్యి పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 24,500 మార్కు దిగువన ముగిసింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం ముున్ముందు మరింత తీవ్ర రూపం దాలుస్తుందన్న భయాలు సూచీలను పడేశాయి. 'అసలు కథ ఇప్పుడే మొదలైందంటూ' అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ చేసిన వ్యాఖ్యలు దీనికి ఆజ్యం పోశాయి.

సెన్సెక్స్ ఉదయం 79,658.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,015.90) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఆరంభంలో ఓ మోస్తరు నష్టాల్లో కొనసాగిన సూచీ.. ఆఖర్లో మరింత అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంది. దీంతో ఇంట్రాడేలో 78,812.18 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1097 పాయింట్ల నష్టంతో 78,918.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 315.45 పాయింట్ల నష్టంతో 24,450.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం 91.74గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 86.98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5082 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవీ..

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం ఇప్పుడే ముగిసే సూచనలు కనిపించడం లేదు. అసలు యుద్ధం ఇప్పుడే మొదలైందంటూ అమెరికా రక్షణ మంత్రి పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇరాన్‌పై యుద్ధం విషయంలో టైమ్ లిమిట్ అంటూ ఏమీ పెట్టుకోలేదని వ్యాఖ్యానించడం యుద్ధం దీర్ఘకాలం కొనసాగొచ్చన్న అంచనాలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తలతో చమురు ధరలు గరిష్ఠ స్థాయి వద్ద కొనసాగుతుండడం కూడా దిగుమతులపై ఆధారపడే మన దేశంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్న భయాలు నెలకొన్నాయి. ద్రవ్యోల్బణం, వృద్ధిపై భయాలు నెలకొన్నాయి.

దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో రూ.3762 కోట్ల విలువైన షేర్లు విక్రయించినట్లు ఎన్ఎస్ఈ డేటా చెబుతోంది. ఒక్క మార్చి నెల్లో రూ.21,436 కోట్ల విలువైన షేర్లను ఎఫ్ఐఐలు విక్రయించడమూ ప్రతికూల ప్రభావం చూపింది.

# అభివృద్ధికి అవరోధంగా ఉన్న చట్టాల రద్దు

ఈ కబురు, అమరావతి :
సామాజిక మాధ్యమాల కారణంగా 13 ఏళ్ల లోపు పిల్లలు నష్టపోకుండా నిషేధించే అంశాన్ని పరిశీలిస్తున్నామని త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి 90 రోజుల్లో విధి విధానాలు ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చల విడితనంపై మంత్రి నారా లోకేష్ లోకేశ్ అధ్యయనం చేసి కొన్ని సిఫార్సులు చేశారని సీఎం అన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. గత పాలకుల అస్తవ్యస్త విధానాల కారణంగా సంక్షోభంలో పడిన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని ఆయన అన్నారు. వివిధ అంశాలపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'గత పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. గడచిన 20 నెలల్లో కష్టాలు, సమస్యల్ని అధిగమించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి సంక్షేమం వైపుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. ఆర్ధిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. 15 రోజుల పాటు జరిగిన శాసనసభలో ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు గురించి చర్చలు జరిగాయి. భావితరాల భవిష్యత్ నిర్ణయించేలా ఈ సమావేశాల్లో చర్చలు, నిర్ణయాలు జరిగాయి. విభజన వల్ల, గత పాలకుల విధ్వంసం వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సహకారంతో కీలకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు చేస్తున్నాం. గత ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థుల్లో 94 శాతం మంది గెలవటం మా అందరిపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఎన్డీఏ పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

--ప్రజలు ఓటేస్తేనే అధికారం..ప్రతిపక్షం

'తీవ్ర అగమ్య గోచరంగా మారిపోయిన రాష్ట్ర భవిష్యత్తును తిరిగి నిర్మించేలా, గట్టెక్కించే బాధ్యత తీసుకున్నాం. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ఈ ఆర్ధిక సంవత్సరంలో ప్రవేశపెట్టాం. ఎన్డీఏ పార్టీలన్నీ పూర్తి సమన్వయంతో వెళ్ల బట్టే అనుకున్నది సాధించగలిగాం. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ శాసన సభకు రాకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే శాసనసభకు వస్తామని చెప్పటం ఏమిటి.? ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం, ప్రతిపక్ష హోదా వస్తాయి. ఈ నిబంధనలన్నీ రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నాయి. ఇవన్నీ తెలియకుండానే రాజకీయం చేస్తున్నారు. గత పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసం అయ్యాయి. అలాంటి పరిస్థితిని చక్కదిద్ది గాడిన పెట్టాం. 92 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం నిధులు దారి మళ్లించారు. ఒక్క జల జీవన్ మిషన్‌లోనే రూ.85 వేల కోట్లు రావాల్సి ఉంటే కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదనలు పెట్టారు. ఆ పథకానికి 5 ఏళ్లలో చేసిన ఖర్చు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. మేం అధికారంలోకి వచ్చాక పథకం సమయాన్ని పొడిగించాలని కోరాం. ఇంటింటికీ కుళాయి ఇచ్చేలా ఈ జల్ జీవన్ మిషన్‌ను ప్రణాళిక చేశాం. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నాను.' అని ముఖ్యమంత్రి తెలిపారు.

--అధిక వడ్డీలకు ప్రభుత్వ ఆస్తులు తాకట్టు ప్రజాధనం దుర్వినియోగం

'ప్రజలకు మెరుగైన సుపరిపాలన ఇచ్చేందుకు నిరంతరం పోరాటం చేశాం. గత పాలకులు ప్రభుత్వ ఆస్తులు కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. ఎమ్మార్వో ఆఫీసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సర్క్యూట్ హౌస్ లాంటి ఆస్తులను తాకట్టు పెట్టారు. 12, 13 శాతంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వ ఆర్ధిక వనరుల్ని దుర్వినియోగం చేశారు. రూ.43,298 కోట్ల విలువైన అప్పులకు ప్రభుత్వం రీ షెడ్యూలు చేయించాం. తద్వారా రూ.328 కోట్ల మేర ఆదా అవుతుంది. మరో రూ.1 లక్ష కోట్ల మేర అప్పులు కూడా రీ షెడ్యూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. దీని వల్ల రూ.1,658 కోట్ల వెసులుబాటు వస్తుంది. ఈ నిధులతో మరో సంక్షేమ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉంటుంది. ఒక వ్యక్తి తన స్వార్ధంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ధ్వంసం చేసేశారు. గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నీళ్లు ఇస్తాం. కేంద్ర సహకారంతో అమరావతి రాజధానిని ట్రాక్‌లో పెట్టాం. మూడేళ్లలో రాజధానికి ఓ రూపు వస్తుంది. వచ్చే సమావేశాలకు ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలోని వారి క్వార్టర్లలో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. కేంద్ర నిధులతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. తొలిసారి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి వచ్చింది. స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తోంది' అని ముఖ్యమంత్రి తెలిపారు.

--గత పాలనలో ట్రూ అప్.. కూటమి వచ్చాక ట్రూడౌన్

'రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. 20 నెలల్లో దీనికి అనుగుణంగా చర్యలు తీసుకున్నాం. హంద్రీనీవాకు రూ.3850 కోట్లు ఖర్చు చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. అనంతపురం లాంటి జిల్లాకు 55 టీఎంసీల నీటిని తీసుకువెళ్లాం. ప్రస్తుతం వేసవి వచ్చినా 628 టీఎంసీల నీరు వివిధ రిజర్వాయర్లలో నిల్వ ఉంది. సమర్ధ నీటి నిర్వహణతోనే ఇది సాధ్యమైంది. భూగర్భజలాలు కూడా రాష్ట్రవ్యాప్తంగా గణనీయంగా పెరిగాయి. రాష్ట్రంలో 2.96 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగేలా వివిధ సంరక్షణా చర్యలు చేపట్టాం. భూగర్భ జలాలు పెరగటం వల్ల వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గింది. ఆ మేరకు వ్యయాన్ని ఆదా చేసుకున్నాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కరెంటు ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. గత పాలకులు రూ.32 వేల కోట్ల కరెంటు ఛార్జీల భారం ప్రజలపై మోపారు. ట్రూ అప్ భారం వేస్తే చరిత్రలో తొలిసారి మేం ట్రూడౌన్ చేశాం. రూ.4420 కోట్ల మేర ట్రూ అప్ భారాన్ని ప్రజలపై మోపకుండా చర్యలు తీసుకున్నాం. పీఎం సూర్య ఘర్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సౌర ప్యానెళ్లు ఏర్పాటు చేసి ఇంటిపైనే విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. యూనిట్ కొనుగోలు ధరను రూ. 5.19 నుంచి 4.80కు తగ్గించేలా చర్యలు చేపట్టాం. అగ్రిటెక్‌తో వ్యవసాయ రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. రూ.1 లక్ష కోట్లతో ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమ జిల్లాలను హార్టీ కల్చర్ హబ్‌గా పూర్వోదయ పథకం కింద అభివృద్ధి చేస్తాం' అని సీఎం తెలిపారు.

--ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు


'ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వాలనే పది సూత్రాలతో 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపకల్పన చేశాం. ఆర్ధిక అసమానతలు తగ్గించేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. త్వరలోనే ప్రతీ కుటుంబానికి ఫ్యామిలి బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం కార్డును కూడా జారీ చేస్తాం. కేంద్రం, రాష్ట్రం అందించే పథకాలన్నిటినీ ఈ కార్డు ద్వారా ఇంటిగ్రేట్ చేస్తాం. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంది. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. సర్క్యులర్ ఎకానమీతో వ్యర్థాల ద్వారా సంపద సృష్టిస్తున్నాం. ఇటీవలే వివాదాల పరిష్కారించేలా మధ్యవర్తిత్వంపై ఓ సదస్సు జరిగింది. మధ్యవర్తిత్వంపై దృష్టి పెట్టాలని సూచనలు వచ్చాయి. వివాదం పరిష్కారం అయితే రూ.10 వేల ప్రోత్సాహకం ఇవ్వాలని నిర్ణయించాం. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేసి అవినీతిని కట్టడి చేశాం. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను రద్దు చేస్తున్నాం అవసరమైన మార్పులు చేస్తున్నాం. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపింది. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు మాత్రమే వేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం చర్యలు తీసుకున్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలలు నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం కూడా జరుగుతోంది. 9 కోట్ల పని దినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగింది. బడ్జెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్ధంగా వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు.

--వైట్ కాలర్ క్రైమ్స్, సోషల్ సైకోలు అరాచకం

'స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నాం. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నాం. సుప్రీంకోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తాం. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం. హెల్తీ, వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నాం. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారు. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాను. మావోయిస్టులను కట్టడి చేశాం, ఫాక్షనిజం రూపుమాపాం తద్వారా ప్రగతి సాధించాం' అని సీఎం తెలిపారు.

--పెళ్లికి వెళ్లి రప్పా రప్పా అంటూ దాడులు చేయడం ఎక్కడి సంస్కృతి?

'రాష్ట్రంలో ఇప్పుడు కొత్తగా రప్పా రప్పా రాజకీయం వచ్చింది. ఓ రాజకీయ నాయకుడు పర్యటన చేస్తే రప్పా రప్పా అంటున్నారు. పెళ్లికి వెళ్ళి రప్పా రప్పా అంటూ దాడులు చేయాలా? భద్రత కోసం వెళ్లిన ఎస్ఐ గాయపడినా పట్టించుకోవటం లేదు. గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్‌లను పక్కన పెట్టుకుని తిరిగే నాయకుడు ఎక్కడైనా ఉంటారా? కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటి? ఇంత నేరుగా హింసను ప్రోత్సహిస్తారా?. పోస్టు మార్టానికి కారకులైన వారు పోస్టు మార్టానికే వెళ్తారు. రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి, టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్ల దూరాన్ని 67 గంటల పాటు ప్రయాణిస్తారా ఎవరైనా.? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అని సీఎం వ్యాఖ్యానించారు



--రెండు కొండలన్నప్పటి నుంచే కుట్రలు

'తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారు. ఇది తెలియకుండా జరిగిన వ్యవహారం కాదు. కుట్రతోనే కావాలని చేసిన నేరం. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోంది. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదిక కూడా అది కల్తీ నెయ్యి అని స్పష్టంగా తేల్చి చెప్పింది. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి తిరుమల నైవేద్యం కల్తీ చేసి ఏడుకొండల స్వామికి క్షమాపణలు చెప్పరా? మత సామరస్యాన్ని గౌరవించకుండా.. క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా?' అని సీఎం నిలదీశారు.

--వ్యక్తిగత ప్రవర్తనతో చెడ్డ పేరు తేవొద్దు

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధాలతో మన మార్కెట్లు ప్రభావితం అవుతున్నాయి. ఎగుమతులు పడిపోవటంతో అరటి ధర తగ్గిపోయింది. చమురు ధరల వల్ల కూడా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజాప్రతినిధులుఅధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. కూటమిగా వెళ్లి ప్రజల మద్దతుతోనే అంతా గెలిచామని గుర్తుంచుకోవాలి. వ్యక్తిగత ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి, పార్టీలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కోరుతున్నాను. 15 ఏళ్ల పాటు ఎన్డీఏ కూటమి కొనసాగితేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నారు. కూటమిగా మనకు ఓ అజెండా ఉంది. 2029లోనూ మనం గెలిచి 2047 లక్ష్యాలను సాధించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఇజ్రాయెల్ 'అణు' గుండెకాయపై ఇరాన్ గురి



అమెరికా సాయంతో.. వాటిని ఓడించినా.. ఎప్పటికైనా తన ఉనికికి ముప్పు తప్పదని గ్రహించింది. దీంతో నాటి ప్రధాని డేవిడ్ బెన్ గురియన్ తమ దేశాన్ని అణుశక్తిగా మార్చాలనే నిర్ణయానికి వచ్చారు. దేశంలోని నెగెవ్ ఏడారిలో యురేనియం నిల్వల కోసం గాలించినా ఎక్కడా దొరకలేదు. 1950ల్లో ఇజ్రాయెల్ అటామిక్ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. 1956 సూయజ్ కాలువ సంక్షోభం తర్వాత అమెరికాపై అసంతృప్తితో ఇజ్రాయెల్‌ఫ్రాన్స్ దేశాలు దగ్గరయ్యాయి. దీంతో రహస్యంగా భారజల రియాక్టర్‌ను నిర్మించేందుకు పారిస్ అంగీకరించింది. స్వదేశంలో మాత్రం ఈ విషయం ఎవరికీ తెలియకుండా ఉంచింది. కానీ, ఫ్రాన్స్‌లో ప్రభుత్వం మారి చార్లెస్ డిగాల్ అధికారంలోకి వచ్చి ఈ డీల్ గురించి తెలుసుకొని కంగారుపడ్డారు. అప్పటికే రియాక్టర్‌కు సంబంధించిన కీలక టెక్నాలజీ ఇజ్రాయెల్‌కు చేరింది. ఇక డీల్‌ను రద్దు చేస్తే ఫ్రాన్స్ కంపెనీలు దివాలా తీసే ప్రమాదం ఉండటంతో ఆయన ఊరకుండిపోయారు. ఎట్టకేలకు నెగెవ్ ఎడారిలో 'డిమోనా' అనే ప్రదేశంలో ఓ భారీ రియాక్టర్‌ను ఇజ్రాయెల్ నిర్మించింది. ఐరోపా దేశాల టెక్నాలజీ, బ్లూప్రింట్స్, నిపుణుల సాయంతో దీనిని రూపొందించారు. ఇందులోని భూగర్భ బంకర్లలో అణుబాంబులకు వాడే ప్లుటోనియం ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ విషయం అతికొద్దిమందికి మాత్రమే తెలుసు. దీంతో అది అణు విద్యుత్తు ఉత్పత్తి కోసం కాదన్నది సుస్పష్టం. ఆ తర్వాత అమెరికా నిఘా విమానం ఈ భారీ కాంక్రీట్ డోమ్ ఉన్న భవనం ఫొటోలు తీసింది. తొలుత ఇది ఒక టెక్స్‌టైల్ ఫ్యాక్టరీ అని ఇజ్రాయెల్ నమ్మబలికింది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ వీటిని విశ్లేషించి ఆ భారీ నిర్మాణాన్ని అణురియాక్టర్‌గా తేల్చింది. ఈ విషయం అప్పటి అమెరికా అధ్యక్షుడు కెనడీ వద్దకు చేరింది. దీంతో తమ అధికారుల 'తనిఖీల'కు అనుమతించాలని ఆయన ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. కానీ, ఇజ్రాయెల్ కేవలం 'సందర్శన'కు మాత్రమే అనుమతించింది. అంతేకాదు.. పశ్చిమాసియాలోకి కొత్త ఆయుధాలు తీసుకురాబోమని అమెరికాకు హామీ ఇచ్చి ఆ దేశ తనిఖీ బృందం కళ్లుగప్పింది. ఇక్కడ శుద్ధి చేసిన యురేనియం కోసం అమెరికాలోని అపోలో పట్టణంలోని న్యూమెక్ (ది న్యూక్లియర్ మెటీరియల్ అండ్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్)ను ఇజ్రాయెల్ ఏజెంట్లు పలుమార్లు సందర్శించి విడతలవారీగా 200600 పౌండ్ల శుద్ధి చేసిన యురేనియాన్ని అపహరించారు. ఇక సాధారణ యురేనియం కోసం సముద్రంలో ఓ నౌక నుంచి 200 టన్నుల ముడి యురేనియంను అపహరించారు. అలా ఇజ్రాయెల్ అణ్వాయుధం తయారీలో డిమోనా రియాక్టర్ కీలక పాత్ర పోషించింది.


--దీనిపై దాడితో చుట్టుపక్కల దేశాల పైనా ఎఫెక్ట్

ఈ రియాక్టర్‌కు ఉత్తరం వైపు 85 కిలోమీటర్ల దూరంలో జెరూసలెం నగరం ఉంది. ఇక 75 కిలోమీటర్ల దూరంలో ఈజిప్ట్ సరిహద్దులు.. 25 కిలోమీటర్ల దూరంలో జోర్డాన్ ఉన్నాయి. ఒకవేళ దాడి జరిగితే ఇక్కడి నుంచి లీకయ్యే రేడియేషన్ ప్రభావం ఈ దేశాలకు కూడా పాకే ప్రమాదం ఉంది. ఇజ్రాయెల్ తన అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను డిమోనాకు రక్షణగా మోహరించింది. ప్రపంచంలోనే అత్యంత దుర్భేద్యమైన ప్రదేశంగా మార్చేసింది. ఇక్కడ యారో 2, 3, డేవిడ్ స్లింగ్ వంటి క్షిపణి రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. ఇటీవల తన అత్యాధునిక ఐరన్ బీమ్‌ను కూడా ఇక్కడికే తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. అంతేకాదు.. భూగర్భంలో కొన్ని అంతస్తుల కింద తన అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ సురక్షితంగా ఉంచినట్లు తెలుస్తోంది.

--ఇరాన్ అమ్ములపొదిలోని అస్త్రాలు ఏమిటీ..

డిమోనాపై దాడి చేయడానికి ఇరాన్ అమ్ములపొదిలో డ్రోన్లు, క్షిపణులు వంటి చాలారకాల ఆయుధాలు ఉన్నాయి. రియాక్టర్ నుంచి ఇరాన్ 1200-1500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇంత దూరం ప్రయాణించేందుకు టెహ్రాన్ అమ్ముల పొదిలో షహిన్ 136 డ్రోన్లు భారీ సంఖ్యలో ఉన్నాయి. ఒక్కో డ్రోన్ దాదాపు 50 కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు. ఇక క్షిపణుల విషయానికి వస్తే సాహబ్ 3, ఖైబర్‌షేకన్, ఎమాద్, ఖుర్రంషహర్, ఘద్ర, సెజ్జిల్, సుమర్ వంటి క్షిపణులున్నాయి. వీటి రేంజి 1300 కిలోమీటర్ల నుంచి 2500 కిలోమీటర్ల వరకు ఉంది. ఇవికాకుండా ఫతా 2 హైపర్ సోనిక్ క్షిపణి కూడా ఉంది. ఇది ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా తప్పించుకోగలదు. గతంలో సిరియాతో ఘర్షణ వేళ ఈ రియాక్టర్ సమీపంలో కొన్ని క్షిపణులు పడ్డాయి.

## శర్వానంద్ 'భోగి' ఫస్ట్ లుక్.. 'గంగ'గా మాస్ అవతారం



టాలీవుడ్ హీరో శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'భోగి' నుంచి మేకర్స్ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. సంపత్ నంది దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ ఎక్స్ ప్లోజివ్ యాక్షన్ డ్రామా నుంచి శర్వానంద్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో శర్వా పోషిస్తున్న పాత్ర పేరు 'గంగ' అని వెల్లడించారు. విడుదలైన పోస్టర్‌లో శర్వానంద్ మునుపెన్నడూ చూడని విధంగా ఊరమాస్ లుక్‌లో కనిపిస్తున్నారు. చెదిరిన జుట్టు, గుబురు గడ్డం, నోట్లో బీడీతో పూర్తి రగ్గడ్ లుక్‌లో దర్శనమిచ్చారు. చెమటతో కూడిన ముఖం, సీరియస్ చూపులతో శర్వా లుక్ చాలా ఇంటెన్స్‌గా ఉంది. "నిశ్శబ్దంలో పుట్టిన తుపాను.. బద్దలయ్యేందుకు సిద్ధంగా ఉన్న ఆగ్రహం.. త్వరలోనే ప్రపంచం అతడి ఉగ్రరూపాన్ని 'భోగి'లో చూస్తుంది" అంటూ చిత్రబృందం సోషల్ మీడియాలో పేర్కొంది. 1960ల చివరలో ఉత్తర తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దు నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథాంశంతో దర్శకుడు సంపత్ నంది ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆగస్టు 28న రాఖీ పండుగ కానుకగా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.



## అనుకున్న టైమ్‌కే 'ధురంధర్ 2'.. ట్రైలర్ అప్‌డేట్‌తో క్లారిటీ

ఈ వేసవిలో బాక్సాఫీసు ముందుకు రావాల్సిన పలువురు అగ్ర హీరోల సినిమాల విడుదల తేదీల్లో మార్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మార్చి 19న విడుదలకు సిద్ధమైన 'ధురంధర్ 2' (Dhurandhar TheRevenge) కూడా వాయిదా పడే ఛాన్స్ ఉందంటూ ఇటీవల రూమర్స్ వచ్చాయి. అదే తేదీకి 'ఉస్తాద్ భగత్‌సింగ్' వస్తుండటంతో ఆ ప్రచారానికి మరింత బలం చేకూరినట్టైంది. ట్రైలర్ అప్‌డేట్ ఇస్తూ దీనిపై 'ధురంధర్' టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీ మార్చి 19న (Dhurandhar TheRevenge Release Date) రిలీజ్ అవుతుందని స్పష్టం చేసింది. ట్రైలర్‌ను శనివారం (మార్చి 7) ఉదయం 11:01 గంటలకు (Dhurandhar TheRevenge Trailer Update) విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. రణ్‌వీర్ సింగ్ హీరోగా ఆదిత్యధర్ తెరకెక్కించిన 'ధురంధర్' గతేడాది విడుదలై, ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. దానికి సీక్వెల్ కావడంతో 'ధురంధర్: ది రివెంజ్'పై భారతీయ సినీ ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకునే ఈ సీక్వెల్‌ను హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడలోనూ విడుదల చేయనున్నారు.

### 'టాక్సిక్' అవుట్.. 'ఉస్తాద్..' ఇన్

మార్చి 19న విడుదల కావాల్సి ఉన్న యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' వాయిదా పడిన సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా జూన్ 4కు వాయిదా పడింది. దీంతో, పవన్ కల్యాణ్ హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' వారం ముందుగానే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఉగాదికి బాక్సాఫీసు వద్ద పవన్ vs రణ్‌వీర్ అన్నమాట.

# అలాంటి పాత్రలు ఇక చేయను!

కెరీర్‌లో కొన్నిసార్లు హిట్ కొట్టాలనే ఆత్రుతతో పాత్రలను అంగీకరించి తప్పు చేశానంటోంది బాలీవుడ్ హీరోయిన్ భూమి పెడ్నేకర్. తాజాగా 'వి ది విమెన్' కార్యక్రమంలో పాల్గొన్న ఆమె తనని అగౌరవపరిచే పాత్రలు చేయనని వెల్లడించింది. ఇటీవల వచ్చిన 'దల్దాల్' సిరీస్‌లో శక్తిమంతమైన పోలీసు అధికారిగా కనిపించిన భూమి.. గతంలోని పాత్రల ఎంపికలో తప్పు చేసినట్టు ఎప్పుడైనా అనిపించిందా? అని అడిగినప్పుడు తన ఆలోచనల్ని పంచుకుంది. "నేను తప్పులు చేశాను. వాటిలో అతి పెద్దది ఏంటంటే.. కెరీర్‌లో కొన్ని పాత్రలు అంగీకరించాను. కాని వాటిని ఆస్వాదించలేకపోయాను. కెరీర్‌లో ఈ స్థాయికి చేరుకోవడానికి చాలా కష్టపడ్డాను. ఇకపై నాకు అగౌరవాన్ని కలిగించే పాత్రల్ని చేయను"అని అంది.



## వైభవంగా అల్లు శిరీష్ వివాహం







హైదరాబాద్: ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తనయుడు, నటుడు అల్లు శిరీష్ (Allu Sirish) ఓ ఇంటివాడయ్యారు. నయనిక (Allu Sirish Wife)తో శిరీష్ వివాహం శుక్రవారం ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాలు, అతిథుల సమక్షంలో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వివాహ వేడుక (Allu Sirish Wedding)కు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. అల్లు అర్జున్ వివాహ వార్షికోత్సవమూ ఈరోజే (మార్చి 6) కావడం విశేషం. శిరీష్ నయనిక కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. హీరో నితిన్ భార్య షాలినికి నయనిక బెస్ట్ ఫ్రెండ్. వరుణ్‌తేజ్ లావణ్య తమ పెళ్లి సందర్భంగా ఇచ్చిన పార్టీలో నయనికతో శిరీష్‌కు పరిచయం ఏర్పడింది. 'కొత్త జంట', 'శ్రీరస్తు శుభమస్తు', 'ఒక్క క్షణం' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు శిరీష్.

## భారత్‌లో ఆ చిత్రాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది: రానా

నటుడిగా, నిర్మాతగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నారు రానా (Rana Daggubati). ఆయన నిర్మించిన చిత్రాలు ప్రశంసలు అందుకోవడం గురించి తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌లో కుటుంబ కథా చిత్రాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని అన్నారు. సంక్రాంతికి ఎన్ని ఫ్యామిలీ డ్రామాలు వచ్చినా ప్రేక్షకులు ఆదరించడమే ఇందుకు నిదర్శనమన్నారు. "మంచి కథలను నిర్మించడానికి నేను ఎప్పుడూ ముందుంటాను. అలాంటివాటిని వెతికి ప్రేక్షకులకు అందించడమే నా లక్ష్యం. ఎంతోమంది సహకారంతోనే ప్రయోగాత్మక చిత్రాలు వస్తాయి. ఇప్పుడు ప్రేక్షకులు కూడా కొత్త కంటెంట్‌నే కోరుకుంటున్నారు. నాకు టెక్నాలజీపై ఆసక్తి ఎక్కువ. అందుకే యాక్టింగ్ వైపు వచ్చినా టెక్నాలజీని నేర్చుకుంటూనే ఉన్నా. ఏదైనా విషయంపై మనకు ఆసక్తి ఉన్నప్పుడు వెనకడుగు వేయకుండా రిస్క్ తీసుకుంటేనే ఫలితం వస్తుంది. ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా అనుకున్నది సాధించేవరకూ పోరాడుతూనే ఉండాలి" అని రానా అన్నారు.
దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంత'లో నటించిన రానా.. ఆ సినిమా నిర్మాతల్లో ఒకరిగాను ఉన్నారు. ఆయన సమర్పణలో వచ్చిన 'విరాట పర్వం', 'గార్గి', '35 చిన్న కథకాదు' ఆదరణ సొంతం చేసుకొని అవార్డులను దక్కించుకున్న విషయం తెలిసిందే.



## తన చెల్లెలు జాన్వీ కపూర్ కు బర్త్ డే విషెస్ తెలిపిన అర్జున్ కపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ శుక్రవారం తన పుట్టినరోజును జరుపుకుంటోంది. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆమె సోదరుడు, నటుడు అర్జున్ కపూర్, సోదరి ఖుషీ కపూర్ సోషల్ మీడియా వేదికగా స్పెషల్ విషెస్ తెలిపారు. అర్జున్ కపూర్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో జాన్వీతో ఉన్న ఓ సరదా ఫోటోను షేర్ చేశారు. ఇందులో జాన్వీ నల్లటి పొట్టి డ్రెస్, స్టైలిష్ కళ్లజోడుతో ఉండగా.. అర్జున్ తెల్లటి సూట్‌లో ఓ డమ్మీ తుపాకీ పట్టుకుని పోజులిచ్చారు. "మన గొడవలు, అల్లరి, సరదాలన్నింటి మధ్య.. హ్యాపీ బర్త్‌డే జాన్వీ కపూర్" అంటూ ఆత్మీయంగా రాసుకొచ్చారు. జాన్వీ సోదరి ఖుషీ కపూర్ కూడా వీరిద్దరి అరుదైన ఫోటోలను షేర్ చేస్తూ ఎమోషనల్ అయ్యారు. "హ్యాపీ బర్త్ డే అక్కా.. నా బెస్ట్ ఫ్రెండ్, నా సలహాదారు, నా గురువు, నా పార్ట్‌నర్ ఇన్ క్రైమ్ అన్నీ నువ్వే. నన్ను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో నీ పాత్ర ఎంతో ఉంది. నువ్వు లేకుండా నేను లేను. ప్రతి జన్మలోనూ నీతోనే ఉండాలని కోరుకుంటున్నాను.. లవ్ యూ" అంటూ ఖుషీ తన ప్రేమను చాటుకున్నారు. అన్షులా కపూర్ కూడా జాన్వీతో ఉన్న ఫోటోను షేర్ చేస్తూ విషెస్ చెప్పారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, వరుణ్ ధావన్, కృతి సనన్, రకుల్ ప్రీత్ సింగ్, సిద్ధార్థ్ మల్హోత్రా తదితరులు జాన్వీకి సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ప్రతి ఏటా తన పుట్టినరోజున తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం జాన్వీకి ఆనవాయతీగా వస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం ఆమె తిరుమల ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## అల్లు అర్జున్ కు థ్యాంక్స్ చెప్పిన అర్ధాంగి స్నేహారెడ్డి



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇంట ప్రస్తుతం పండుగ వాతావరణం నెలకొంది. నేడు (మార్చి 6) అల్లు అర్జున్, స్నేహారెడ్డి తమ 15వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు ప్రేమను కురిపించుకుంటూ ఎమోషనల్ పోస్టులు పెట్టారు. ఈ జంట పెళ్లి చేసుకుని నేటికి సరిగ్గా 15 ఏళ్లు పూర్తయింది.ఈ స్పెషల్ డే సందర్భంగా స్నేహారెడ్డి తన భర్తతో ఉన్న ఫొటోలతో పాటు పిల్లలు అయాన్, అర్హల తో ఉన్న ఫొటోలను షేర్ చేశారు. "15 ఏళ్ల తర్వాత.. మనం ప్రేమతో నిండిన జీవితాన్ని నిర్మించుకున్నాం. మన ఇద్దరు పిల్లలు, మన రెండు పెంపుడు కుక్కలే నాకు సర్వస్వం. ఎన్నో జ్ఞాపకాలు మన సొంతం. నా జీవితంలోని ప్రతి దశలోనూ నాకు తోడుగా ఉన్నందుకు ధన్యవాదాలు" అంటూ స్నేహ రాసుకొచ్చారు.మరోవైపు అల్లు అర్జున్ కూడా భార్యకు శుభాకాంక్షలు చెబుతూ.. "హ్యాపీ యానివర్సరీ క్యూటీ.. 15 ఏళ్ల బంధం ఇది. నువ్వు లేకపోతే ఈ ప్రయాణం ఇంత అందంగా ఉండేది కాదు" అంటూ పోస్ట్ చేశారు. అలాగే నవ్వులు, స్నేహంతో నిండిన జీవితం అంటూ స్నేహతో ఉన్న మరో బ్లాక్ అండ్ వైట్ ఫొటోను కూడా పంచుకున్నారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయమైన వీరిద్దరూ స్నేహితులుగా మారి, అనంతరం ప్రేమించి, పెద్దలను ఒప్పించి 2011 మార్చిలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. మరో ఆసక్తికరమైన విశేషమేమిటంటే.. సరిగ్గా అన్నయ్య పెళ్లి రోజే తమ్ముడు అల్లు శిరీష్ ఓ ఇంటివాడు అవుతున్నాడు. నయనికా రెడ్డితో శిరీష్ వివాహం నేడే (మార్చి 6) జరుగుతుండటంతో అల్లు వారి ఇంట సంబరాలు అంబరాన్నంటాయి. ఒకపక్క తమ వెడ్డింగ్ యానివర్సరీ, మరో పక్క తమ్ముడి పెళ్లి కావడంతో అల్లు అర్జున్ ఆనందానికి అవధులు లేవు. ప్రస్తుతం అల్లు అర్జున్, స్నేహ ఇద్దరూ శిరీష్ పెళ్లి వేడుకల్లో సందడి చేస్తూ ఆ ఫొటోలను ఫ్యాన్స్‌తో పంచుకుంటున్నారు.

## తప్పుల నుంచి నేర్చుకోరా? ..ప్రపంచ కప్ ఆర్గనైజర్లపై గావస్కర్ ఆగ్రహం



టీ20 ప్రపంచ కప్ నిర్వాహకులపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు మ్యాచ్ జరుగుతుంటే.. అనవసరమైన న్యూసెన్స్‌ను క్రియేట్ చేయడం సరికాదంటూ ఆక్షేపించారు. చేసిన పొరపాట్లనే మళ్లీ చేయడంపై అసహనం చెందారు. ఇంతకీ అసలు ఏమైందంటే?

టీ20 ప్రపంచ కప్ సెమీస్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. జస్‌ప్రీత్ బుమ్రా కీలక సమయంలో అద్భుతమైన బౌలింగ్ స్పెల్‌తో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్ సమయంలో ఇంగ్లాండ్ బ్యాటర్ బెతెల్ స్ట్రైకింగ్‌లో ఉన్నాడు. మూడో బంతి వేసేందుకు సిద్ధమైన క్రమంలో బుమ్రాను ప్రోత్సహించేందుకు మైదానంలో 'బూమ్ బూమ్ బుమ్రా' అంటూ డీజే సౌండ్స్‌తో మోత మోగింది. దీనిపైనే సునీల్ గావస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా చేయడం వల్ల బౌలర్ ఏకాగ్రత దెబ్బతినే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు.

"మ్యాచ్‌ను చూసేందుకు వచ్చి బూమ్ బూమ్ బుమ్రా అంటూ డీజేలను ఏర్పాటు చేశారు. అయితే, ఇది ఆటకు మంచిది కాదని నా అభిప్రాయం. ఓవర్ మధ్యలో ప్లే చేయడం సరికాదు. ఇది వరల్డ్ కప్. కాబట్టి, ఇలాంటి సమయంలో ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతింటుంది. ఇంతకుముందు విండీస్‌తో మ్యాచ్‌లోనూ లేజర్ షోను ఏర్పాటు చేశారు. రెండున్నర నిమిషాల వ్యవధి ఉండే ఆ షో వల్ల ప్లేయర్ల కళ్లపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది. ఇలా చేయడం వల్ల బ్యాటర్లకు చాలా ఇబ్బంది. జిగేల్‌మనే లైటింగ్ చూసిన తర్వాత.. కాసేపు చుట్టూ చీకటిగా అనిపిస్తుంటుంది. ఇలాంటి ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వాలనుకుంటే ఐపీఎల్ ఉంది. అందులోనూ నాకౌట్ స్టేజ్‌లో వద్దు. లీగ్ స్టేజ్‌లో ఇలాంటివి ఏర్పాటు చేసుకోండి" అంటూ గావస్కర్ తెలిపారు.

## ఆసీస్‌తో ఏకైక టెస్టు.. భారత్ 198 ఆలౌట్



ఆస్ట్రేలియా పర్యటనలో భారత మహిళా జట్టు ఏకైక టెస్టు ఆడుతోంది. ఇప్పటికే వన్డే, టీ20లను ఆడిన సంగతి తెలిసిందే. పొట్టి సిరీస్‌ను భారత్ గెలుచుకోగా.. వన్డే సిరీస్‌ను ఆసీస్ సొంతం చేసుకుంది. ఇప్పుడు పెర్త్ వేదికగా జరుగుతోన్న పింక్‌బాల్ టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకే ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (52) హాఫ్ సెంచరీ సాధించింది. ఆసీస్ బౌలర్ అన్నాబెల్ సదర్లాండ్ (4/46), లూసీ హామిల్టన్ (3/31), బ్రౌన్ (2/41), గార్డెనర్ (1/39) దెబ్బకు భారత్ కుదేలైంది.

రోడ్రిగ్స్‌తోపాటు మరో ఇద్దరు..

టాస్ నెగ్గిన ఆసీస్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియాకు శుభారంభం దక్కలేదు. టాప్ బ్యాటర్ స్మృతి మంధాన (4) త్వరగానే పెవిలియన్‌కు చేరింది. అనంతరం షెఫాలీ వర్మ (35), ప్రతీకా రావల్ (18) కాసేపు ఇన్నింగ్స్‌ను నడిపించారు. వీరిద్దరూ స్వల్ప వ్యవధిలోనే ఔటయ్యారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (19) దూకుడుగా ఆడే క్రమంలో పెవిలియన్‌కు చేరింది. దీప్తి శర్మ (7), రిచా ఘోష్ (11), స్నేహ్ రాణా (5) నిరాశపరిచారు. వరుసగా వికెట్లు పడుతున్నా సరే ఓ వైపు జెమీమా మాత్రం హాఫ్ సెంచరీతో ఆకట్టుకుంది. ఆఖర్లో కాశ్వీ గౌతమ్ (34*) కాస్త దూకుడుగా ఆడి భారత స్కోరు బోర్డును 200కి చేరువ చేసింది.

## భారత్ - ఇంగ్లాండ్ సెమీస్‌కు రికార్డు వ్యూయర్‌షిప్



భారీ స్కోర్లు నమోదైన టీ20 ప్రపంచ కప్ రెండో సెమీఫైనల్‌ను పెద్ద ఎత్తున అభిమానులు వీక్షించారు. సెమీస్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించిన టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో మొత్తం 499 పరుగులు నమోదవడం గమనార్హం. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 253/7 స్కోరు చేయగా.. లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ 246/7 స్కోరు చేసింది. ఈ మ్యాచ్‌ను దాదాపు 65.2 మిలియన్ల వ్యూయర్స్ చూసినట్లు తాజా గణాంకాలు పేర్కొంటున్నాయి. రికార్డు వ్యూస్ రావడంపై ఐసీసీ ఛైర్మన్ జైషా తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. "ఐసీసీ టీ20 ప్రపంచ కప్ రెండో సెమీఫైనల్ మ్యాచ్ రికార్డు బ్రేక్ చేసింది. భారత్‌ఇంగ్లాండ్ మ్యాచ్‌కు డిజిటల్ వెర్షన్‌లో జియోహాట్‌స్టార్ వేదికగా 65.2 మిలియన్ల వ్యూయర్స్ వీక్షించారు. ప్రపంచంలో ఏ లైవ్ ఈవెంట్‌కూ ఇంతటి ఆదరణ రాలేదు. అంతర్జాతీయంగా క్రికెట్‌కు ఉన్న సామర్థ్యమిది. ఆట విస్తరణకు తీసుకున్న చర్యల వల్ల ఇది సాధ్యమైంది. ఐసీసీలోని మా టీమ్, జియో హాట్‌స్టార్ సంయుక్తంగా అభిమానులను భాగస్వామ్యం చేశాయి" అని జైషా పేర్కొన్నారు.

## ఆ ఇద్దరు అదరగొడతారనుకుంటే.. బెదిరిపోతున్నారు!

టీ20 ప్రపంచకప్‌లో వారి బ్యాటింగ్, బౌలింగ్‌లో 'మిరాకిల్స్ చూస్తాం' అని ఇద్దరు టీమ్‌ఇండియా ఆటగాళ్లపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. తీరా, అసలు పోటీ మొదలవ్వగానే తేలిపోయి నిరాశపరిచారు. ఆ ఇద్దరూ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాపర్లు కావడం గమనార్హం.

భారీ ఇన్నింగ్స్ బాకీ 'అభి'

టీ20 ప్రపంచ కప్‌లో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ, ఓపెనింగ్ భాగస్వామ్యం అద్భుతంగా ఉన్న ఒక్క మ్యాచ్ కూడా లేదు. దానికి కారణం అభిషేక్ శర్మ. ఈ టోర్నీలో అతడు ఏడు మ్యాచులు ఆడాడు. కేవలం ఒకే ఒక్క హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు. మూడు మ్యాచుల్లో వరుసగా డకౌట్లు. ఈ టోర్నీలో ఇప్పటి వరకు అతడు చేసిన మొత్తం పరుగులు 89 మాత్రమే. నాలుగు మ్యాచుల్లో ఆఫ్ స్పిన్నర్‌కే వికెట్ సమర్పించడం గమనార్హం. ఒకవైపు సంజు లేదా ఇషాన్ కిషన్ దూకుడుగా ఆడుతూ అభిషేక్‌పై ఒత్తిడి తగ్గించారు. అలాంటప్పుడు కాస్త సమయం తీసుకొంటే బాగుంటుందనేది మాజీల సూచన. కనీసం పవర్ ప్లే ముగిసేవరకూ ఔట్ కాకుండా ఉంటే చాలు.. అతడు క్రీజ్‌లో ఉన్నాడంటే ఎప్పుడైనా హార్డ్ హిట్టింగ్ చేస్తాడని ప్రత్యర్థి బౌలర్లు బెదురుతారు. అయితే, నంబర్ వన్ టీ20 ప్లేయర్‌కు ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి బయటకు ఎలా రావాలో బాగా తెలుసు. కొద్దిగా ఓర్పు.. కొద్దిగా నేర్పు ప్రదర్శిస్తే ఫైనల్‌లో మునుపటి అభిషేక్‌ను చూడొచ్చనేది కాదనలేని వాస్తవం. మరి సంజు మాటను నిజం చేస్తూ చెలరేగిపోతాడేమో చూడాలి. ఆల్‌ది బెస్ట్ అభిషేక్..

ఆ మిస్టరీ ఏమైంది వరుణ్?

ఈ ప్రపంచ కప్‌లో ఇప్పటికీ భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి (13) కొనసాగుతున్నాడు. కానీ, కీలకమైన గత రెండు మ్యాచుల్లో అతడి 'మిస్టరీ' బౌలింగ్‌ను ప్రత్యర్థి బ్యాటర్లు ఛేదించారు. తన స్పెషలిస్ట్ డెలివరీ అయిన 'గూగ్లీ'




కూడా వర్కౌట్ కావడం లేదు. ఎనిమిది మ్యాచుల్లో 28 ఓవర్లు వేసిన వరుణ్ ఏకగా 248 పరుగులు ఇచ్చాడు. సూపర్ 8 నుంచి వరుణ్ నుంచి మెరుగైన బౌలింగ్ బయటకు రాలేదు. దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ వికెట్ తీశాడు కానీ, భారీగా పరుగులు సమర్పించాడు. సెమీస్‌లోనే కీలకమైన జోస్ బట్లర్‌ను బౌల్డ్ చేసిన వరుణ్.. తన నాలుగు ఓవర్ల కోటాలో ఒక్క వికెట్ మాత్రమే తీసి ఏకంగా 64 పరుగులు ఇచ్చేశాడు. వరుణ్ బౌలింగ్‌లో యువ క్రికెటర్లు బెతెల్, డేవాల్డ్ బ్రెవిస్ భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. పవర్ ప్లేలో ప్రభావవంతంగా ఉండే వరుణ్... తేలిపోవడం అభిమానులను నిరాశకు గురిచేసింది. ఫైనల్‌కు వేదిక అయిన అహ్మదాబాద్ పిచ్ బౌలింగ్‌కు అనుకూలం. అక్కడ తన నాలుగు ఓవర్ల కోటాలో కనీసం మూడు వికెట్లు తీస్తే కివీస్‌పై విజయం సాధించడంతోపాటు టైటిల్‌ను సొంతం చేసుకోవడం తేలికే.

## ఏది ఫేవరెట్ క్యాచ్.. అక్షర్ పటేల్ ఏం చెప్పాడంటే?



ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 ప్రపంచ కప్ సెమీస్‌లో భారత ఆటగాడు అక్షర్ పటేల్ అద్భుతమైన క్యాచ్‌లను పట్టాడు. టీమ్‌ఇండియాను విజయ పథంలో నడిపించేందుకు క్యాచులే కీలకంగా మారడం గమనార్హం. అయితే, వాటిల్లో తనకు ఏది ఇష్టమో అని అడిగిన ప్రశ్నకు మాత్రం అక్షర్ ఎంతో నేర్పుగా సమాధానం ఇచ్చాడు. ఫీల్డింగ్‌లోనూ మెరుపులా మెరిశాడు. "హ్యారీ బ్రూక్ క్యాచ్‌ను అందుకొన్నప్పుడు తప్పకుండా ఇది గొప్ప క్యాచ్ అనుకున్నా. చాలా క్లిష్టమైన క్యాచ్. కానీ, మ్యాచ్ పరిస్థితిని చూశాక.. విల్ జాక్స్ ఇచ్చిన క్యాచ్‌ను దూబెతో కలిసి అందుకోవడం బాగుంది. కీలక భాగస్వామ్యాన్ని విడగొట్టాం. ఫీల్డర్‌గా మాత్రం.. బ్రూక్ ఇచ్చిన క్యాచ్ చాలా కష్టమైందని చెబుతా. (నవ్వుతూ) ఈ మ్యాచ్‌లో నన్ను బంతి వెంటాడిందేమో అనిపించింది" అని అక్షర్ తెలిపాడు.

ఇవీ ఆ క్యాచ్‌లు..

హార్దిక్ పాండ్య వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే ఫిల్ సాల్ట్ భారీ షాట్‌కు కొట్టాడు. అయితే, అది నేరుగా అక్షర్ పటేల్ ఉన్న కవర్ పాయింట్ వద్దకే వెళ్లింది. ఈ క్యాచ్‌ను అక్షర్ అలవోకగా పట్టేశాడు.

ఇది మాత్రం హైలైట్. మంచి ఫామ్‌లో ఉన్న డేంజరస్ బ్యాటర్, ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్. వెనక్కి దాదాపు 25 మీటర్ల వరకూ పరుగెత్తి మరీ ఆ క్యాచ్‌ను అక్షర్ అందుకొన్నాడు.

ఇది కాంబో క్యాచ్. అర్ష్‌దీప్ సంధించిన బంతిని జాక్స్ సిక్స్ కోసం ప్రయత్నించాడు. కాస్త దూరం నుంచి పరిగెత్తుకుంటూ వచ్చిన అక్షర్ బంతిని పట్టుకున్నాడు. కానీ, బౌండరీ లైన్‌ను తాకుతానేమోనని భావించి బంతిని విసిరాడు. అక్కడే కాచుకుని ఉన్న శివమ్ దూబె పొరపాటు చేయకుండా అందుకొన్నాడు. ఇంకేముంది.. విల్ జాక్స్ షాక్‌కు గురై పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత టీమ్‌ఇండియా ఏమాత్రం పట్టు విడవకుండా విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది.

## సంజు శాంసన్ స్ఫూర్తితో అభిషేక్ పుంజుకొంటాడు: కపిల్ దేవ్

సెమీస్‌లో గెలిచి టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు భారత్ చేరుకోవడంలో సంజు శాంసన్, జస్‌ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించారు. తొలుత బ్యాటింగ్‌లో అదరగొట్టిన సంజు టీమ్ ఇండియాకు భారీ స్కోరు అందించాడు. లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ దూకుడుకు జస్‌ప్రీత్ బుమ్రా తన పదునైన బౌలింగ్‌తో కళ్లెం వేశాడు. ఇక ఈ మ్యాచ్‌లోనూ అభిషేక్ శర్మ (9) మరోసారి నిరాశపరిచాడు. ఈ ముగ్గురిపై క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ తనదైన శైలిలో విశ్లేషణ చేశారు. జస్‌ప్రీత్ బుమ్రా ప్రపంచంలోనే టాప్ బౌలర్ అని భావిస్తున్నా. అతడి గురించి ఎంత చెప్పినా సరిపోదు. తీవ్ర ఒత్తిడిలోనూ ఎలాంటి ప్రదర్శన ఇచ్చాడో మనం చూశాం. దేశంలోని ప్రతి క్రికెట్ అభిమాని ప్రేమ, గౌరవానికి అతడు అర్హుడు. ఇక సంజు శాంసన్ బ్రిలియంట్ క్రికెటర్. కొన్నిసార్లు పెద్ద ప్లేయర్లకూ కష్టాలు తప్పవు. వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలి. ఆ పరిస్థితులను అనుభవించిన సంజు శాంసన్ తన ఫామ్‌ను అందుకొన్నాడు. గత రెండు మ్యాచుల్లో అతడి బ్యాటింగ్ ప్రదర్శన అద్భుతం. అభిషేక్ శర్మ ఇప్పుడు ఇలాంటి స్థితిలోనే ఉన్నాడు. అతడి స్ఫూర్తితో అభిషేక్ ఫైనల్ మ్యాచ్‌లో తప్పకుండా రాణిస్తాడని అనుకుంటున్నా. ఇది టీమ్ గేమ్. వ్యక్తిగత ప్రదర్శన ముఖ్యమే కానీ.. జట్టుగా విజయాలు సాధించడం అంతకంటే ముఖ్యం. ఇప్పుడు టీమ్‌ఇండియా ఇదే చేస్తోంది. ఫైనల్‌లోనూ గెలిచి విజేతగా నిలవాలని ఆకాంక్షిస్తున్నా" అని కపిల్ వెల్లడించారు.

## డే 1: భారత్‌తో పింక్‌బాల్ టెస్టు.. ఆసీస్ స్కోరు 96/3




పెర్త్ వేదికగా పింక్ బాల్ టెస్టులో ఆస్ట్రేలియా భారత మహిళా జట్లు తలపడుతున్నాయి. తొలి రోజు ఆట ముగిసేసరికి ఆసీస్ 3 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసింది. క్రీజులో పెర్రీ (43*), అన్నాబెల్ సదర్లాండ్ (20*) ఉన్నారు. ఓపెనర్ జార్జియా వోల్ (2), ఫోయబ్ లిట్‌చ్‌ఫీల్డ్ (9), హీలే (13) విఫలమయ్యారు. భారత బౌలర్లలో సయాలి 2, క్రాంతి గౌడ్ ఒక వికెట్ తీశారు. హీలే ఇచ్చిన క్యాచ్‌ను జెమీమా అద్భుతంగా ఒడిసిపట్టింది. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఆసీస్ ఇంకా 102 పరుగులు వెనుకబడి ఉంది.

జెమీమా హాఫ్ సెంచరీ

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. స్టార్ బ్యాటర్ స్మృతి మందాన (4) విఫలమైంది. షెఫాలీ వర్మ (35), ప్రతీకా రావల్ (18) కాసేపు ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. అయితే, స్వల్ప వ్యవధిలో వారిద్దరూ ఔట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లో పడింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (19), దీప్తి శర్మ (7), రిచా ఘోష్ (11), స్నేహ్ రాణా (5) పెద్దగా ప్రభావం చూపించలేదు. వరుసగా వికెట్లు పడుతున్నా సరే.. జెమీమా రోడ్రిగ్స్ (52) నిలకడగా ఆడింది. ఈ క్రమంలో టెస్టు కెరీర్‌లో నాలుగో హాఫ్ సెంచరీని పూర్తి చేసుకుంది. ఆసీస్ బౌలర్ అన్నాబెల్ సదర్లాండ్ (4/46) విజృంభణతో మరోసారి భారత్ ఇన్నింగ్స్ తడబడింది. ఆఖర్లో కాశ్వీ గౌతమ్ (34*) అజేయంగా నిలిచింది. సదర్లాండ్ 4, హామిల్టన్ 3, బ్రౌన్ 2, గార్డెనర్ ఒక వికెట్ తీశారు.